# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 21 జులై, 2026 | పేజీలు : 08


## గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



వివరాలు మెయిన్‌లో...

# సర్‌తోనే ఓటర్‌గా గుర్తింపు

### చొప్పదండిలో 80 శాతం సర్ ప్రక్రియ పూర్తి

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**ప్రజాపక్షం/గంగాధర/ఎల్లారెడ్డి పేట :** సర్‌తోనే ఓటరుగా గుర్తింపు పొందడానికి అర్హత సాధించవచ్చని చొప్పదండి నియోజకవర్గంలో ఇప్పటికే 80 శాతం సర్ ప్రక్రియ పూర్తయిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సకాలంలో ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బిఎల్వోల ద్వారా ఇప్పటికే గ్రామాల్లో ఎన్యుమరేషన్ ఫారాలను అందజేశామని తెలిపారు. ప్రజలు బిఎల్వోలకు సహకరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు సర్ ప్రక్రియలో పాల్గొని ప్రజలకు బిఎల్‌వోలకు సహకారం అందించాలని మరణించినవారి, డబుల్ ఓట్లను తొలగించడానికి సర్ ప్రక్రియ ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దమ్మని రాము, తహసీల్దార్ అంబటి రజిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురమల్ల మనోహర్, మాజీ జడ్పిటిసి సత్తు కనుకయ్య, గునుకొండ బాబు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దం నగేశ్, సర్పంచులు వేముల భాస్కర్, రేండ్ల శ్రీనివాస్, దాసరి శంకరయ్య, లింగాల లింగయ్య, పడాల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలి...

కాంగ్రెస్ అభివృద్ధికి ప్రతికాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే అన్నారు. ఎల్లారెడ్డి పేట మండలానికి నూతనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా సుడిద రాజెందర్ ఎన్నికైన సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే సత్యంను మర్యాద పూర్వకంగా ఆయన నివాసానికి వెళ్ళి కలిశారు.కాంగ్రెస్ నాయకత్వాన్ని మరింత దృడపరచాలని ఎమ్మెల్యే చెప్పారు.అనంతరం రాజెందర్‌కు శాలువాతో సత్కరించి అభినందించారు.అధికారికంగా ఆదివారం నియమాక పత్రాన్ని అందుకున్నారు.కార్యక్రమంలో గుర్రాల రాజిరెడ్డి,భాస్కర్‌జాదవ్,మేడిపల్లి దేవనందం ఉన్నారు.

# వేద సంస్కృతి పరిరక్షణకు మరో ముందడుగు

### వేద పరీక్షలు, మూడు రోజుల వర్ణయాగానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆహ్వానం



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయంలో వేద విద్యా పరిరక్షణ, ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తూ జూలై 21 నుంచి జూలై 26, 2026 వరకు వేద పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు భీమేశ్వర సదన్ (మైత్రి గెస్ట్ హౌస్) సమీపంలో నిర్వహించబడనున్నాయి. దేశ నలుమూలల నుండి వివిధ ప్రాంతాల నుంచి వేద విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొని తమ వేదాధ్యయన ప్రతిభను ప్రదర్శించనున్నారు. వేద పారాయణం, మంత్రోచ్చారణ, స్వర శుద్ధి తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం అందించనున్నారు.అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు జూలై 30, నుంచి ఆగస్టు 1, వరకు మూడు రోజుల పాటు వరుణయాగంను ఘనంగా నిర్వహించనున్నారు. వరుణయాగం వేద సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడే విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమంగా భావించబడుతోంది.ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు శ్రీ ఆది శ్రీనివాస్ ను ఆలయ అధికారులు సోమవారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఆలయ ఇఒ ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఇఒ నవీన్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగుల మహేష్,ఆలయ ఇన్‌చార్జ్ స్థానాచార్యులు నమ్మిలికొండ ఉమేష్, ఆలయ ఉద్యోగులు,వేద పండితులు, అర్చకులు కలిసి కార్యక్రమాల వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

## ఉద్యమంలా తెలంగాణ జలసిరి



వివరాలు మెయిన్‌లో...

ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని ఉద్యమంలా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు పిలుపునిచ్చారు.

## నిర్మల్ జిల్లా వ్యాప్తంగా యథేచ్ఛగా రేషన్ దందా



వివరాలు మెయిన్‌లో...

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వర పరిష్కారం

### జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అదేశించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ తనిఖీ చేసి పలు ఫిర్యాదులు స్వీకరించారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లత,రాజగౌడ్ లు ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ మెమో జారీ చేయబడునని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్,ఆర్డీవో మధుసూదన్,తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య నాయకులకు సన్మానం

**ప్రజాపక్షం / జమ్మికుంట :** ఇటీవల ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర కమిటీలో బాధ్యతలు చేపట్టిన నాయకులతోపాటు నూతనంగా ఎన్నికైన జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిని బహుజన సమాజ్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం యొక్క బలోపేతానికిఎల్లవేళలాకృషి చేయాలని సూచించా రు.

## చొప్పదండి ప్యాక్స్ చైర్మన్‌గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి ప్యాక్స్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామకమయ్యారు. చైర్మన్‌గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి సోమవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం సభ్యులుగా లింగంపల్లి దేవదాస్, గంకిడి కృష్ణారెడ్డి, చొక్కాల కనకయ్య, గాండ్ల రాజయ్య, కుర్ర రాజయ్య, భక్తు లక్ష్మీ , పెద్దిరెడ్డి గణపతి రెడ్డి, పూదరి సత్యం, మారు తిరుపతి రెడ్డి, తాళ్లపల్లి పద్మ, కొట్టే చంద్రయ్య, నిజాపురం చందులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఇఒ తిరుపతిరెడ్డి, సిబ్బంది, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహణ

**ప్రజాపక్షం / చందుర్తి :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులపై మండలం లోని మల్యాల గ్రామ రైతులకు సోమవారం అవగాహన కల్పించినట్లుగా మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తెలిపారు.గ్రామ పంచాయితి ఆవరణలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రైతులు వరి సాగుపై కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని తెలిపామన్నారు.ఎల్‌నినో ప్రభావం తో భూగర్భ జలాలు అడుగంటడం తో రైతులు జొన్న,పెసలు, మినుములు,కందులు, పొద్దు తిరుగుడు,ఆముదం లాంటి పంటలు వేస్తే లాభధాయకంగా ఉంటుందన్నారు. ఎంపిడిఓ రాధ,ఇరిగేషన్ ఏయి మయూరి ,వ్యవసాయ అధికారి శ్వేత, ఏఎంసి డైరెక్టర్ ఈస రి శ్రీనివాస్ , వ్యవసాయ కళాశాల విద్యార్థు లు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

**ప్రజాపక్షం / జమ్మికుంట :** జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఖాళీగా ఉన్న 4 అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.రమేశ్ తెలిపారు. తెలుగు 1, కామర్స్ 1, డైరీ సైన్స్ 1, క్రాప్ ప్రొడెక్షన్ 1 చొప్పున ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. కమీషనర్ ప్రొసీడింగ్స్ నిబంధనల ప్రకారం సంబంధిత విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవచ్చని నెట్ , సెట్, పీహెచ్డీ అర్హతలు, బోధనా అనుభవం ఉన్నవారికి వెయిటేజీ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 22 బుధవారం ఉదయం 10 గంటలకు నేరుగా కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు అన్ని ఒరిజినల్ విద్యార్హత ధృవ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

# విద్యతోపాటు నాయకత్వానికి పెద్దపీట

### ఐవివై విద్యా సంస్థల చైర్మన్ పసుల మహేశ్

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు నాయకత్వానికి పెద్దపీట వేస్తున్నామని ఐవివై విద్యా సంస్థల చైర్మన్ పసుల మహేశ్ అన్నారు. సోమవారం కరీంనగర్ సీతారాంపూర్‌లోని ఐవివై విద్యా సంస్థలో విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన,క్రమశిక్షణ, సేవా ధృక్పధాన్ని పెంపొందించే లక్ష్యంతో పదవీ స్వీకరణ మహోత్సవం2026 వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ పసుల జయశ్రీ, కోచైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ కె .లలిత, కోల మాలతిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల జరిగిన స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన స్కూల్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, అకాడమిక్ డెలిగేట్స్ తదితర వివిధ టీంల విద్యార్థులకు బ్యాడ్జ్‌లు ప్రధానం చేసి వారికి బాధ్యతలు అప్పగించారు. అనంతరం విద్యార్థులు నాయకత్వ ప్రమాణం చేసి పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. వివిధ హౌస్‌ల విద్యార్థులు తమ జెండాలతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ క్రమశిక్షణ, ఐఖ్యత, జట్టు స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు మాట్లాడుతూ నాయకత్వం అనేది హోదా కాదని బాధ్యతతో సేవ చేసే అవకాశమని విలువలతో కూడిన నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సమయపాలన విద్యార్థి విజయానికి పునాదులు అని వివరించారు. ప్రిన్సిపల్ కె.లలిత, మాలతి నూతన నాయకత్వ బృందానికి శుభాకాంక్షలు తెలిపి పాఠశాల అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని నూతన నాయకత్వ బృందాన్ని అభినందించారు.

# గౌరవ డాక్టరేట్ అందుకున్న డాక్టర్ ఎడవల్లి కృష్ణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** న్యూ ఢిల్లీలోని ఇండియా హ్యాబిటా యుబిట్ సెంటర్‌లో జరిగిన ఇండో ఇంటర్నేషనల్ ఇంటెలెక్చువల్ కాన్క్లేవ్ కాన్వొకేషన్ వేడుకలో,ప్రముఖ విద్యావేత్త మరియు సేవతాత్పరుడు,మదర్ థెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (పెద్దపల్లి) వ్యవస్థాపక చైర్మన్ ఎడవల్లి కృష్ణ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూకే ఎఫ్ మరియు అభిమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పాల్వంచ కి చెందిన ప్రముఖ విద్యావేత్త మరియు సామాజిక సంఘసంస్కర్త,సేవతాత్పరుడు,నిస్వర్ధపరుడు ఎడవల్లి కృష్ణ సోమవారం రోజున న్యూ ఢిల్లీలో జరిగిన కాన్వొకేషన్‌లో అమెరికాలోని ప్రతిష్టాత్మక మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ (పిహెచ్‌డి ఇన్‌ఎడ్యుకేషన్) అందుకున్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా వారు ఈ అరుదైన గౌరవాన్ని స్వీకరించారు. మదర్ థెరిసా విద్యాసంస్థల ద్వారా విద్యారంగానికి వారు చేసిన సేవలకు ఈ అవార్డు సముచిత గుర్తింపు లభించింది,అదే విధంగా లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవలందిస్తున్న ప్రజల మనిషి నిగర్వి,ఎమ్‌జెఎఫ్ లయన్ ఎడవల్లి కృష్ణ లయనిజంలో ఆయన అందిస్తున్న సేవలకు రాబోవు రోజుల్లో గవర్నర్ కాబోతున్నారు.డాక్టర్ కృష్ణ ఎడవల్లి కి యూకే ఎఫ్ తరపున మరియు తెలుగు రాష్ట్రాల ప్రజల తరపునడాక్టర్ ఎడవల్లి కృష్ణకుగౌరవడాక్టరేట్‌మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ న్యూఢిల్లీ వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్‌సి హాస్టల్స్ సిబ్బందికి అందని వేతనాలు

### బిల్లులు మంజూరు చేయాలని
### ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలోని ఎస్‌సి ప్రీమెట్రిక్ మరియు పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాల్లో పగలు,రాత్రి వేళల్లో సేవనందిస్తున్న వాచ్‌మెన్లు,పారిశుధ్య సిబ్బందికి చెల్లించాల్సిన బిల్లులు గత మూడేళ్లుగా చెల్లించకుండా నిలిపివేయడంపై గణ శ్రీ సాయి సర్వీసెస్ అధినేత శ్రీనివాస్ నాగపురి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాగపురి మాట్లాడుతూ 2023–24, 2025–26 ఆర్థిక సంవత్సరాలకు గాను నిరంతరం సేవలు అందించిన ఏజెన్సీలకు రావాల్సిన నిధులు రాకపోవడంతో,జిల్లా ఎస్‌సి సంక్షేమ శాఖ ఉప సంచాలకులకు ఎన్నిసార్లు విజ్ఞాపన పత్రాలు సమర్పించినా అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప బిల్లుల మంజూరుకు ఎలాంటి చొరవ చూపడం లేదని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.పక్కనే ఉన్న కరీంనగర్,మంచిర్యాల జిల్లాల్లో ఇదే శాఖ పరిధిలోని బిల్లులు 2025 జూలై నాటికే పూర్తిగా మంజూరైనప్పటికీ,పెద్దపల్లి జిల్లాలోనే మూడేళ్లుగా బిల్లులు ఆగిపోవడంతో సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించడం భారంగా మారి కన్నీరుమున్నీరవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పక్క జిల్లాల్లో నిధులు సజావుగా విడుదలవుతున్నప్పుడు ఇక్కడే ఈ తరహా నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించిన శ్రీనివాస్ నాగపురి,జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని తక్షణమే పెండింగ్ బిల్లులను పరిశీలించి వాటిని వెంటనే మంజూరు చేసేలా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించాలని కోరినట్లు తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత

### అదనపు ఎస్పిచంద్రయ్య



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం పోలీసు శాఖతో పాటు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పకడ్బందీగా పనిచేయాలని, ప్రతి తనిఖీని ప్రణాళికాబద్ధంగా నిర్వహించి బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో అపరేషన్ ముస్కాన్ టీమ్ లో ఉన్న అన్ని శాఖల అధికారులతో అదనపు ఎస్పీ చంద్రయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లాలోని పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, బాల కార్మికులు లేదా తప్పిపోయిన బాలలను గుర్తించి, వారికి తగిన రక్షణ కల్పించి వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వద్దకు చేర్చే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈసంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా గడిచిన 20 రోజులలో 61 మంది పిల్లలని గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని,18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 17 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిసిర్బీ డిఎస్పీ భాస్కర్, డిడబ్ల్యుఓ లక్ష్మి రాజం, ఎస్.ఐ లు ప్రేమనందం, లాక్పతి, వివిధ శాఖ ల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు: కలెక్టర్

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్ర మిశ్రా.. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 313 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 100 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజులకు పైబడి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కోర్టు కేసులు, సీఎం ఆఫీస్, ట్విట్టర్లో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను లాగిన్ లో అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ విద్యార్థి ఉద్యమానికి మద్దతు

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** నీట్ పేపర్ లీకేజ్ కు నిరసనగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢీల్లీ జంతర్‌మంతర్ వేదికగా నిరసన చేస్తున్న విద్యార్థులకు ప్రజామిత్ర ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ మద్దతు తెలిపారు. సోమవారం కరీంనగర్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా ఒక మహా ఉద్యమంగా మారుతుందని అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కరీంనగర్ బిడ్డలు నీట్ వివిధ పరీక్షలు రాసి నష్టపోయి ఉన్నారు గనుక కరీంనగర్ వాసి మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌లు విద్యార్థులకు మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అందరూ ఐక్య సంఘటనగా ఏర్పడి రాజకీయాలను పక్కనపెట్టి నిస్వార్ధంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చిగిరి శ్రీధర్, కొంపెల్లి రవీందర్, శ్రీరాముల కిషన్ బాబు, చిలువేరి రవీందర్‌లు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలు సాగుచేయాలి

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని అడవిపదిర గ్రామ పంచాయతీ కార్యలయంలో రైతులకు ఆరుతడి పంటలపై మండల వ్యవసాయశాఖ అధికారులు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్‌నీనో ప్రభావంతో వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉందని, దీంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉండడంతో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అందబాటులో ఉన్న నీటిని సక్రమంగా వాడుకునేందుకు వరికి బదులుగా కంది, పెసర, మినుము, బబ్బెర, పప్పుదినుసు పంటలు, ఆముదము, పొద్దుతిరుగుడు, నువ్వుల వంటి నూనేగింజల పంటలు సాగుచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ బానోత్ హేమాజి, గ్రామసర్పంచ్ గుర్రపు స్వరూప, ఉప సర్పంచ్ మడుపు తిరుపతి రెడ్డి, కార్యదర్శి వి శ్రీధర్ తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కదలికలపై అధ్యాపకులు నిరంతరం నిఘా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాధకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తుకై కళలు కనాలని , ఆ కళల సాధనకై నిత్యం శ్రమించాలని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి విద్యార్థులకు సూచించారు. సోమవారం తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ కళాశాలలో తెలంగాణ ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై డీఎస్పీ మాట్లాడారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనకై నిత్యం శ్రమించాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు.విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు. జిల్లాలో డ్రగ్స్ లేదా గంజాయి విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఈగల్ టీమ్ డిఎస్పీ ఉపేందర్, ఎస్.ఐ ఉపేందర్ చారి, కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి డిపిఆర్‌ఒగా శ్రీనివాసాచారి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి డిపిఆర్‌ఒ గా శ్రీనివాసాచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వ్యవహరిస్తున్న శ్రీనివాసాచారి ఇంచార్జి డిపిఆర్‌ఒగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉండి.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను చేరవేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులు, అధికారులను సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేస్తామని, త్వరితగతిన కార్డులు జారీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇన్‌చార్జి డిపిఆర్‌ఒ స్పష్టం చేశారు.

## మృతుడు లింగయ్యకు కాంగ్రెస్ నేతల నివాళి



**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం తండ్రి దివంగత చొప్పరి లింగయ్య పెద్దకర్మ (11వ రోజు) కార్యక్రమం సోమవారం వారి నివాస గృహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,సర్పంచులు, ముఖ్య నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు.మృతుడు చోప్పరి లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి వారు ఘన నివాళులర్పించారు.అనంతరం చొప్పరి సదానందం కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యాన్ని నింపారు.

## సర్ పరిశీలన

**ప్రజాపక్షం/బాల్కొండ:**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ మండల కేంద్రంలో సర్‌పై బూత్‌ల వారిగా తిరిగారు. ఈ సందర్భంగా రివ్యూ సమావేశాలు నిర్వహించి ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు నింపని ఓటర్లను గుర్తించి త్వరితగతిన 100 శాతంపూర్తయ్యేలా పని చేయాలని బీఎల్‌ఓలను పార్టీ బీఎల్‌ఎలను అధికారులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/బాల్కొండ :** విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బాల్కొండ గ్రామంలో రెండు రోజుల పాటు 21, 22 లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ కిషన్ తెలిపారు. మండల కేంద్రంలో విద్యుత్ లైన్ మరమ్మతుల నేపథ్యంలో రెండు రోజుల పాటు ఉదయం 812 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు, వ్యాపారస్తులు, రైతులు సహకరించాలని కోరారు.

# జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ

### జిల్లా కలెక్టర్‌కు టియుడబ్ల్యూజె (ఐజెయు) నేతల వినతి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు మల్లవర్జల వంశీ విద్యానంద్,జిల్లా కార్యదర్శి నారాయణ దాసు అశోక్,తదితరులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం వినతిపత్రం సమర్పించారు.జిల్లాలో వివిధ దినపత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని,ప్రభుత్వానికిప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న తమ పిల్లలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారని పేర్కొన్నారు.గత కొంతకాలంగా జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పిస్తున్నాయని, జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కూడా ఈ విషయంలో సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని విద్యా సంస్థలతో సమన్వయం చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీకే శ్రీనివాస్,జిల్లా కమిటీ నాయకులు ముత్యాల నరసయ్య, జక్కుల సత్యనారాయణ,ఎండి జబ్బర్ ఖాన్, బాలసాని రాజయ్య,మంథని రమేష్,వీరమల్ల విద్యాసాగర్ రావు ,ఆకుల రమేష్,తాటిపెల్లి శ్రీనివాస్,తిరుమల సురేష్, రంజిత్, జైపాల్,ఇబ్రహీం,జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి చుక్కను ఒడిసిపడుదాం

### భవిష్యత్తు ను కాపాడుదాం
### కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** వర్షాకాలంలో ప్రతి నీటి చుక్కను ఒడిసిపడుదామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. వీబీజీ రాంజీ, తెలంగాణ పంచాయతీ రాజ్.. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో రూపొందించిన తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇంకుడు గుంతలు, పంట కుంటలు (పామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్), బోరు బావుల రీచార్జ్ పనులు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నేపథ్యంలో వర్షం నీటిని ఒడిసి పట్టాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్తును కాపాడుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ శాఖ అధికారి జయశ్రీ, డీఆర్డీఓ లక్ష్మి నారాయణ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లాబిసిసంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, వ్యవసాయ, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మానవహారంలో విద్యార్థులు

### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి* ఢిల్లీ ఉద్యమానికి మద్దతుగా పీడీఎస్‌యు ఆధ్వర్యంలో మానవహారం




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావంగా మంగర్ స్ట్రైక్ చేపట్టిన భారత ప్రముఖ శాస్త్రవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ పీడీఎస్‌యు నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్, నసీర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య హక్కులు రోజురోజుకు క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ సమస్యలను వినిపించే విద్యార్థులు, యువత మేధావులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులతో ఉద్యమాలను అణివేయటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో చోటు చేసుకున్న అవకతవకల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని, పరీక్షల నిర్వహణ జరిగిన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేసి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. లేకపోతే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేసి పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు నగర సహాయ కార్యదర్శి సృజన్, టియు నాయకులు నితిన్, హేమాంజలి, శ్రీశాంత్, భాను, అర్జున్, హర్షితలతో ఐవిద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి టాటా ఎఐఎ బీమా క్లెయిమ్ అందజేత




**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** రోడ్డు ప్రమాదంలో మరణించిన కరీంనగర్‌కు చెందిన పొన్నం శ్రీకాంత్ కుటుంబానికి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.4.5 కోట్ల భారీ భీమా పరిహారం అందజేసింది. శ్రీకాంత్ తల్లి నామినీ అయిన పొన్నం విజయకు సంస్థ క్లస్టర్ హెడ్ వి.వినోద్ తోపాటు ఇతర ప్రతినిధులు ఈ చెక్కును పంపిణీ చేశారు. కరీంనగర్ బ్రాంచ్ క్లస్టర్ హెడ్ వి.వినోద్, మేనేజర్ కె.వీరాస్వామిలు మాట్లాడుతూ కరీంనగర్ కు చెందిన పొన్నం శ్రీకాంత్ నవంబర్ 24లో ఏటా రూ.70 వేల ప్రీమియంతో టాటా ఏఐఏ సంస్థలో టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నాడు. డిసెంబర్ 2025లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించగా సంస్థ వేగంగా స్పందించి క్లెయిమ్ ప్రక్రియ పూర్తి చేసి బాధిత కుటుంబానికి చెక్కు అందజేసింది. జీవితంలో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడకుండా ఉండేందుకు టర్మ్ ఇన్సూరెన్స్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కె.ఆదర్శ, బిఏఎంలు బి.చంద్రశేఖర్, వి.శ్రీకాంత్, ఆర్.నవీన్, ఆర్.విజయ, సీనియర్ బ్రాంచ్ ఆఫరేశన్స్ జె.మహేందర్, ట్రైనర్ డి.వెంకటేశ్ వర్మ, మేనేజింగ్ పార్టనర్ కె.నరేందర్ రావు, బీఏ లీడర్ జి.మౌనిక వెంకటేశ్, ఏజెంట్ పి.రాకేశ్, సీనియర్ బిజినెస్ అసోసియేట్ లీడర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చెస్ దినోత్సవం

**ప్రజాపక్షం/నిజామాబాద్:** అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గంగా విద్యానికేతన్ హైస్కూల్‌లో విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ చదరంగం అనేది అత్యంత ప్రజాదరణ కలిగిన ప్రపంచ వ్యాప్త క్రీడ, శాస్త్రీయ, మేధోపరమైన ఆలోచనల కలయితో ఆటల్లో ఇది ఒకటని, 35 మంది విద్యార్థులు పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచారు. మొదటి బహుమతి సుశ్రుత్ 7వ తరగతి, ద్వితీయ బహుమతి వరుణ్‌తేజ 5వ తరగతి అందుకోవటం జరిగిందన్నారు. పిల్లలు మరిన్ని క్రీడల్లో ఉల్లాసంగా పాల్గొని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో వెళ్లాలని తెలిపారు. పీటీ మాస్టర్ విశాల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## వరికి బదులు ఆరుతడి పంటలే శ్రేయస్కరం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** వర్షాకాలంలో నీటి ఆధారిత వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను వేసుకోవాలని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ది రామేశ్వర్ రైతులకు సూచించారు. సోమవారం ఎడపల్లి మండలం జాన్కంపేట్ సహకార సంఘంలో ఎడపల్లి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సిద్దిరామేశ్వర్ మాట్లాడారు. ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ వర్షాకాలంలో సరైన వర్షపాతం నమోదు కాకపోవచ్చని తెలిపారు. దీని వల్ల ఎక్కువ నీరు అవసరమయ్యే వరి సాగుకు నీటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు వేసుకోవడం వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా లాభసాటిగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ, సొసైటీ కార్యదర్శి గంగారెడ్డి, నాయకులు రాధాకిషన్ గౌడ్, స్థానిక సొసైటీ ప్రతినిధులు, ఎఈఓ, రైతులు పాల్గొన్నారు.

## కిరణ్ చూపు సజీవం – నేత్రదానంతో ఇద్దరికి వెలుగు



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మైలగాని కిరణ్ (35) రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు. తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ ఆయన కుటుంబ సభ్యులు గొప్ప మానవతా దృక్పథంతో నేత్రదానం చేయాలని నిర్ణయించారు.మృతుడి తల్లి వనమాల, భార్య అనూష (28), సోదరుడు కిషోర్ నేత్రదానానికి అంగీకరించగా, వెంటనే ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంట్రల్ కాలనీ ఐ విజన్ యాక్టివిటీ చైర్మన్ గంట వెంకటరమణారెడ్డికి తెలియజేశారు.సమాచారం అందుకున్న వెంటనే గంట వెంకటరమణారెడ్డి నేత్రదాన సాంకేతిక నిపుణుడు ప్రదీప్కు సమాచారం అందించి, పెద్దప ల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని, ప్రదీప్ , లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ చైర్మన్ మేకల మా రుతి యాదవ్ ఆధ్వర్యంలో మైలగాని కిరణ్ నేత్రాలను విజయవంతంగా సేకరించారు. మైలగాని కిరణ్‌కు షాన్విక (6), షేయాన్వి (2) అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు గంట వెంకటరమణారెడ్డి మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, నేత్రదానం మహాదానమని, ఒకరి మరణానంతరం వారి నేత్రాలు ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపగలవని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని కోరారు.మైలగాని కిరణ్ కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒరే సదయ్య, కల్వచర్ల గ్రామ ఉపసర్పంచ్ కస్ప మహేందర్, వార్డు సభ్యులు గోనె రాము, బండ సంపత్, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, మాజీ ఎంపీటీసీ మెట్టు కిష్టయ్య, కాటా రాజేందర్, ఆసం రాజు, గ్రామ పెద్దలు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు , పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని మృతునికి ఘనంగా నివాళులర్పించారు.

# త్రిశక్తి దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాపక్షం /మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణం లోని శ్రీ త్రిశక్తి దేవాలయంలో పంచమ వారి ్షకోత్సవ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు,అమ్మవారికి విశేష అలంకరణ చేపట్టగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.వేడుకల్లో టిపి సిసి రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృ ష్ణారావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలా రపు లింబాద్రి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల ఆశీ ర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సి లర్లు బత్తుల నరేష్, పందిరి రమేష్, గుడికం ధుల అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖీం,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ శ్మశాన వాటికలకు మౌలిక వసతులు

ప్రజాపక్షం /మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణం లోని హిందూ శ్మశాన వాటికలను అభివృద్ధి చేసి, అన్ని మౌలిక వసతులు కల్పించాలని బిజెపిపట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ ప్ర భుత్వాన్ని కోరారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలె క్టర్ బి.ఎస్. లతకు వినతిపత్రం సమర్పించా రు. పట్టణంలోని ప్రభుత్వ శ్మశాన వాటికల తో పాటు ప్రైవేట్ స్థలాల్లో ఉన్న హిందూ శ్మ శాన వాటికలను కూడా ప్రభుత్వ ఆధీనంలో కి తీసుకుని అభివృద్ధి చేసి, ప్రజలకు అవసర మైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశా రు.అంత్యక్రియల సందర్భంగా ప్రజలు ఇ బ్బందులు ఎదుర్కోకుండా శ్మశాన వాటికల్లో రహదారులు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ ,షెడ్లు,పారిశుద్ధ్య వసతులుమౌలిక సదుపా యాలుకల్పించాలనివినతిపత్రంలో కోరారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ



ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ము త్తారం మండలం పారుపల్లి గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నేత పుట్ట మధూకర్ పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు.గ్రామానికి చెందిన సంగే మల్లమ్మ ఇటీవల మరణించగా,వారి నివా సానికి వెళ్లిన పుట్ట మధూకర్ ఆమె చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన సానుభూ తిని తెలియజేశారు.అదేవిధంగా,గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్న బూడిద దుర్గమ్మను ఆయన పరా మర్శించారు.మెరుగైన వైద్యం అందేలా చూస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపిపి, సర్పంచ్ సూదాటి రవీందర్ రావు,మాజీ సర్పంచ్ ఓద్నల రాజు, ఎస్సా రెస్పీ మాజీ చైర్మన్ చల్ల సమ్మయ్య తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.

# 7వ వార్డు కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం



ప్రజాపక్షం /మెట్‌పల్లి: మెట్‌పల్లి మున్సిపల్ కార్యాల యంలో ధ్యావరశెట్టి దీపిక అరుణ్‌కుమార్ మున్సిపల్ కమి షనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 7వ వార్డు కౌన్సిలర్ ధర్మపురి స్వరూప భర్త ధర్మపురి వేణుగోపాల్ తన పదవిని దుర్వినియోగం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలి పారు.తాను గతంలో ఇంటి నిర్మాణం చేసుకునే సమ యంలో నిబంధనల ప్రకారమే సొంత ఖర్చుతో డ్రైనేజీ నిర్మించుకున్నానని తెలిపారు. అయినప్పటికీ ఎలాంటి సమగ్ర విచారణ నిర్వహించకుండా మున్సిపల్ అధికా రులు తనకు నోటీసు జారీ చేయడంతో పాటు పోలీస్ స్టేష న్‌లో కూడా తనపై ఫిర్యాదు చేశారని ఆరోపించారు.ఈ చర్యలన్నీ వ్యక్తిగత కక్ష సాధింపులో భాగంగానే జరుగుతు న్నాయని, సంబంధిత అంశంపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరినట్లు ధ్యావర శెట్టి దీపిక అరుణ్‌కుమార్ తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

ప్రజాపక్షం /మెట్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ కళాశాల విద్యా కమిషనర్ శ్రీమతి అల్లంరాజు శ్రీ దేవ సేన, మల్టీ జోన్–I జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక (గెస్ట్ ఫ్యాకల్టీ) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకయ్య తెలిపారు.సోమ వారం విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో తెలుగు, రాజనీతి శాస్త్రం,వాణిజ్య శాస్త్రం,కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగాల్లో మొత్తం నాలుగు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన అభ్య ర్థులు ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు తమ దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతో పాటు యూజీసీ నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధా న్యత ఉంటుందని తెలిపారు.దరఖాస్తుతో పాటు బయో డేటా,విద్యార్హతలు,అనుభవానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా జత చేయా లని సూచించారు.దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు జగిత్యాల పట్టణంలోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ & పీజీ కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. ఆలస్యంగా హాజ రయ్యే అభ్యర్థుల దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబో మని స్పష్టం చేశారు.ఇతర వివరాల కోసం మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకయ్య సూచించారు.ఈ సమావే శంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, అకాడమిక్ కోఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్‌ఓడీ ఏ. మనోజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీలు పునరుద్ధరించకుంటే ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు

ప్రజాపక్షం /మల్లాపూర్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నడిచే చెరుకు ఫ్యాక్టరీలను ఉన్నట్లుండి మూసి వేసి రైతు లను హరిగోశ పెట్టిందని, అబద్ధపు హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిస్తామంటూనే కాలయాపన చేస్తుందని, నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పున రుద్ధరించే వరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వమని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి గత సంవత్సరం మండల కేంద్రంలో నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు చేపట్టిన పాదయాత్ర సోమవారంతో సంవత్సరం పూర్తి చేసుకోగా ఫ్యాక్టరీ ముందర సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.అనంతరం మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆగమేఘాల మీద మంత్రులు , షుగర్ కేన్ అధికా రులు,ఎమ్మెల్యేలు, రైతులతోకలిసి ఫ్యాక్టరీని సందర్శించి పూన ప్రారంభిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు తట్టెడు మట్టి కూడా కదిలించలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని, రైతుల ఉసురు పోసుకుం టున్న రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పుట్టగతులు ఉండవన్నారు. మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలకు ప్రారంభిం చడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా, లేదంటే ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయండనీ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్రంతో మాట్లాడి ప్రారంభిం చేందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అనుప్ రావు మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర లక్ష్మీ జిల్లా కార్యదర్శి వద్దేపల్లి శ్రీనివాస్, ,వేంపల్లి సర్పంచ్ ,వివిధ శాఖల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మండల బిజెపి నాయకులు ,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షురాలు సులోచన




ప్రజాపక్షం/జగిత్యాల: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియూ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు ఇందూరి సులో చన డిమాండ్ చేశారు.భవన నిర్మాణ రంగ కార్మికుల సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందో ళన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం తమ డిమా ండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ రాజ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన జీవో నెం. 12ను రద్దు చేసి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు.సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేసి, కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.సహజ మరణానికి నష్టపరిహారం రూ.2 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచాలని,వెల్ఫేర్ బోర్డులో ఉన్న రూ.54 వేల పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే నిధులు విడు దల చేయాలని డిమాండ్ చేశారు.55 సంలు నిండిన కార్మి కులకు పెన్షన్ నెలకు రూ.6,000/లు, పిల్లల చదువులకు స్కాలర్షిప్, గృహ వసతి, అడ్డాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించి, సెస్సు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలన్నారు. 2009 నుండి రెన్యువల్ కాని 13 లక్షలకు పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలని కోరారు.అర్హత కల్గిన భవన నిర్మాణ కార్మికులకు నమోదు చేసుకున్న 15 రోజుల్లోగా లేబర్ కార్డులు అందించాలే తప్పా విచారణ పేరుతో కాల యాపన చేయవద్దన్నారు.లేబర్ కార్డ్ ఉండి కార్మికుడు ఏ రాష్ట్రంలో మరణించినా నష్టపరిహారాలు ఇవ్వాలని, వలస కార్మికుల పేర్లు బోర్డులో నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చౌదరి, మల్లయ్య, సహాయ కార్యదర్శి వాజిద్,కోశాధికారి అబ్దుల్ సయ్యద్,తదితరులు ఉన్నారు.

# ఓర్వలేకనే సర్పంచ్‌పై అసత్యపు ప్రచారాలు

ప్రజాపక్షం /మల్లాపూర్ : సాతారం గ్రామ సర్పంచ్ పోతవేణి నారా యణ కిషన్ గౌడ్ పై కొందరు గిట్టని వ్యక్తులు ఓర్వలేక ఓ దినపత్రిక పేరుతో సర్పంచ్ పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని సాతారం గ్రామస్తులు అన్నారు.ఈ సందర్భంగా సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందర సర్పంచ్ తో కలిసి గ్రామస్తులు,ప్రజా ప్రతిని ధులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత పంచాయతీ విషయాలను సరిదిద్దుకోకుండా సముదాయించిన సర్పంచ్ కిషన్ గౌడ్ పై కక్షపూరి తంగా వార్తలు సృష్టిస్తూ అసత్యపు ప్రచారాలకు తెర లేపారని అందులో వాస్తవం లేదన్నారు. సర్కారు బడిలో వంట చేసే వృద్ధురాలి విషయంలో సర్పంచ్ జోక్యం లేదని, కొందరు పనిగట్టుకుని సర్పం చును బదనాం చేసే పని చేశారన్నారు. అసత్యపు వార్తలు ప్రచారం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసేటట్లు సర్పంచ్ తెలిపారు.సర్పంచ్ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ జగన్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు గుర్రాల శ్రీనివాస్,గున్నాల శ్రీనివాస్,హనుమంత్ రెడ్డి,గ్రామస్తులు తదితరులున్నారు.

# సహకార సంఘం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

ప్రజా పక్షం/సుల్తానాబాద్ : చిన్న కాలువల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని నూతనంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌరవెల్లి మురళీధర్ రావు అన్నా రు.సోమవారం చిన్న కాలువల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా తన పాలకవర్గంతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.తనపై నమ్మకంతో చైర్మన్ పదవి కి సహకరించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు, పాలకవర్గం సహకారంతో సంఘాన్ని అన్ని విధా లుగా అభివృద్ధి పరుస్తానన్నారు.నూతన చైర్మన్ ను సంఘం కార్యని ర్వాహణాధికారి రమేష్ శాల్వతో సత్కరించి బుకే అందజేశారు. చైర్మన్ మురళీధర్ రావు తో పాటు డైరెక్టర్లుగా మ్యాకల సాయిలు, మావురపు శ్యామసుందర్ రెడ్డి, పోలవేణి కుమార్,వేల్పుల సందీప్, అన్నమనేని లక్ష్మీ,దేవునేని సుధాకర్ రావు, అయిత రాజేశ్వరి, బండి ఎల్లయ్య,రాజా గౌడ్, శంకర్,మినమ్మ,రాజు,డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు.వీరికి సంఘం సిబ్బందితోపాటు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్న కాలువల సర్పంచ్ తో పాటు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

ప్రజాపక్షం/ముత్తారం : ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందు తుందని,పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఓడేడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి కోరారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రు లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన కోసం ఎంతో అను భవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలి పారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం,రెండు జతల యూనిఫాం దుస్తులు పాఠ్యపుస్తకాల తోపాటు మౌలిక వసతులను కల్పిస్తోందని ఆమె వివరించారు.తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి ఉన్నత చదువులు చదివించా లని పిలుపునిచ్చారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలి



ప్రజాపక్షం/ముత్తారం :ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటా లని, నాటిన ప్రతి మొక్కను సంర క్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ (టిఆర్ఎస్) నాయ కులు పుట్ట మధూకర్ పిలుపుని చ్చారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు స్థానిక నాయ కులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి వృక్ష సంపద ఎంతో అవసరమన్నారు.కేవలం మొక్కలు నాటడమే కాకుండా,అవి వృక్షాలుగా మారేంత వరకు బాధ్యతగా కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ,ముత్తారం సర్పంచ్ సుధాటి రవీం దర్ రావు,పారుపల్లి మాజీ సర్పంచ్ ఓద్నల రాజు,మాజీ ఎంపీపీ, సర్పంచ్ అత్తె చంద్రమౌళి,ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ చల్ల సమ్మయ్య,స్థానిక నాయకుడు రాజు,పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం

ప్రజాపక్షం/బోథ్ : స్థానిక మోడల్ స్కూల్ హాస్టల్‌లో బోరు మోటార్ చెడిపోవడంతో విద్యార్థినీలు తాగునీటి కోసం తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని హాస్టల్ వార్డెన్ సౌజన్య గ్రామ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి వాటర్ ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి విద్యార్థినీలకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఈ.ఓ.అశోక్ హాస్టల్ వార్డెన్ సౌజన్య పాల్గొన్నారు. విద్యార్థుల సమస్యను వెంటనేపరిష్కరించినందుకు స్థానికులు,విద్యార్థినీలువారితల్లిదండ్రులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని వినతి



ప్రజా పక్షం /ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణంలో గత కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి కొంతమేరకు పూర్తి చేసి వదిలేయడంతో మిగిలిన రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఖానాపూర్ పట్టణ యువకులు నిర్మల్ జిల్లా కలెక్టర్,ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ కి వినతిపత్రం అందజేశారు.రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు అవసరమైన నిధులను విద్యుత్ శాఖకు తక్షణమే విడుదల చేయాలని,అలా సగంలో వదిలేయడం ద్వారా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, మిగిలిన రోడ్డు విస్తరణ త్వరగా పూర్తిచేయడం వలన ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేలా విధంగా పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాపెల్లి రాజు యాదవ్, కోరెండ్ల సుధీర్,గాంధారి నరేంద్రనాథ్, శ్రీనివాస్, ముజీబ్ పాల్గొన్నారు.

# వర్షాలు కురువాలని వరుణ యాగం

ప్రజా పక్షం/ఖానాపూర్ : వర్షాలు కురువాలని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించిన బ్రాహ్మణ వేద పండితులు.ఖానాపూర్ పట్టణంలోని విద్యనగర్ లో గల బ్రాహ్మణ సంక్షేమ సంఘ భవనంలో బ్రాహ్మణులు సోమవారం రోజున వరుణ యాగం నిర్వహించారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు లేక రాష్ట్రంలో రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదే విధంగా రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే అనేక రకాలుగా వర్షాలు పడాలని వేడుకుంటున్నారు. ప్రజల కోసం లోకమంతా శుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని, వేద మంత్రాలతో బ్రాహ్మణులు వరుణ యాగం నిర్వహించారు. లోకం శుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తమ వంతూ ఈ వరుణ యాగం నిర్వహించామని బ్రా హ్మణ సంఘంవేద పండితులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నిమ్మగడ్డ సందీప్ శర్మ,బ్రాహ్మణులు, ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం మౌనిక మహేందర్,వార్డ్ కౌన్సిలర్ రాజురా సత్యం, తిమ్మాపూర్, ఖానాపూర్ వీడీసీ అధ్యకులు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ ఉచిత కంటి పరీక్ష కేంద్రం సందర్శన



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ నియోజకవర్గం ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు,తమ మాతృమూర్తి స్వర్గీయ కూచాడి సత్యమ్మ ప్రకాష్ రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన ఎల్వీ ప్రసాద్ ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. నిర్మల్‌లోని మారెమ్మ మందిరం ఎదురుగా ఉన్న ఈ కేంద్రానికి వెళ్లిన ఆయన, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు.ఈ మాసంలో కంటి పరీక్షలు చేయించుకున్న లబ్దిదారుల వివరాలను,అలాగే శస్త్రచికిత్సలు (ఆపరేషన్లు) జరిగిన తీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ.. నిరుపేదలకు నాణ్యమైన కంటి వైద్యం ఉచితంగా అందించాలనే సంకల్పంతోనే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు,గ్రామీణులు ఈ సువర్ణావకాశాన్ని అధిక సంఖ్యలో వినియోగించుకుని తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మామడ మండల నాయకులు రఫీ మహమ్మద్,పూదరి అరవింద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గాజుల రవికుమార్,బాపయ్య మరియు పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్‌ఓ రాథోడ్ రమేష్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు ప్రారంభమై నెల దాటినా అందని యూనిఫాంలు

విద్యాశాఖ నిర్లక్ష్యంపై పిడిఎస్‌యు మండిపాటు




ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటివరకు రెండు జతల యూనిఫాంలు అందించకపోవడం విద్యాశాఖ అధికారుల, ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా అధ్యక్షుడు సింగరి వెంకటేష్ తీవ్రంగా విమర్శించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కస్పా పాఠశాలను సందర్శించిన ఆయన, అక్కడ చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సింగరి వెంకటేష్ మాట్లాడుతూ జూన్ నెలలోనే బడులు తెరిచినప్పటికీ, నేటికీ విద్యార్థులకు కనీసం ఒక్క జత యూనిఫాం కూడా సరిగ్గా అందకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ పాఠశాలలపైనే ఆధారపడే నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు సకాలంలో బట్టలు అందక పాత దుస్తులతోనో లేదా రంగు బట్టలతోనో పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాల్సిన అధికారులు, ఇప్పటివరకు యూనిఫాంల పంపిణీ ప్రక్రియను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.ప్రభుత్వం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యుద్ధప్రాతిపదికన రెండు జతల యూనిఫాంలను పంపిణీ చేయాలని కోరారు.లేనిపక్షంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులు,తల్లిదండ్రులను సమీకరించి జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని విద్యాశాఖను హెచ్చరించారు.

# బయటకు ఒకలా.. లోపల మరోలా.. ఎంజెపి పాఠశాల పరిస్థితి

అస్తవ్యస్తంగా నీటి కుళాయిలు వంట సామాగ్రి



ప్రజా పక్షం /ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణంలో పైన పటారం లోన లొటారం అన్న చందంగా ఎంజెపి పాఠశాల కళాశాల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది.పట్టణంలో గల బాలుర ఎంజెపి పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులకు ఇచ్చే కోడిగుడ్లు ఉడికించి పైన పెంకు తీయకుండా అలాగే వారికి ఇచ్చి తినమంటున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థులకు పెట్టే ఆహార పదార్థాల పాత్రలను సరిగా తోమకుండా,మెనూ సరిగా పాటించకుండా ఇష్ట రీతిగా వ్యవహరిస్తున్నారని,వారు తాగే నీటి కుళాయిలు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయని,పిల్లలు వాడే మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని వాటిని శుభ్రపరచకుండా ఉండడం వలన ఈ వానాకాలంలో విద్యార్థులకు అంటూ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని,పాఠశాల ఎక్కడ ఉందో తెలిపే కనీసం బోర్డు కూడా లేదని, రోడ్డుకి దగ్గరగా ఉన్న ఒక బోర్డు కూడా చిన్నగా ఉందని అదికూడా పాఠశాలకు వెళ్లే మార్గాన్ని చూపేదిగా ఉందని,ఆ సూచికతో పాఠశాలను ఎలా తెలుసుకునేదని,బయట కనిపించేలా లోపల పరిస్థితి లేదని, కొంచెం వర్షానికే పాఠశాల ఆవరణంలో నీరు నిండుకుంటుందని,ఆ నీటిలోనే పిల్లలు ఆడుకుంటున్నారని,తమ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకుంటారని ఉపాధ్యాయులపై నమ్మి వెళితే ఇలాంటి సౌకర్యాలు లేని వాతావరణంలో పిల్లల్ని ఏ విధంగా చూసుకుంటున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# సిర్గాపూర్‌లో జలసిరి గ్రామసభ

ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలపై అవగాహన



ప్రజాపక్షం/దిలావర్‌పూర్ : మండలంలోని సిర్గాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జలసిరి కార్యక్రమంపై ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సాగునీటి ఎద్దడిని అధిగమించడానికి, భూగర్భ జల మట్టాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరూ తమ పంట పొలాల్లో ఫారం పాండ్లు (పంట కుంటలు), నివాసాల వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. వీటి వల్ల వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకి, భవిష్యత్తులో వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.ఈ గ్రామసభలో భాగంగా ఫారం పాండ్లు మరియు ఇంకుడు గుంతల నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి జాబితాను సిద్ధం చేశారు.ఈ నీటి సంరక్షణ అవగాహన సదస్సులో మండల పరిషత్ అధికారి గోవర్ధన్, వ్యవసాయ విస్తరణ అధికారి , టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భేటీ బచావో– భేటీ పడావోపై అవగాహన కార్యక్రమం



ప్రజా పక్షం /దిలావర్ పూర్ : మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండంపల్లిలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాధికారదాసు కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ అమ్మాయిల చదువు ప్రాముఖ్యత, భేటీ బచావో భేటీ పడావో అంశాలు, బాల్యవివాహాలు , మహిళా రక్షణ చట్టం, లింగ నిర్ధారణ చట్టం,గుడ్ టచ్ బ్యాడ్ టచ్,లింగ వివక్షత, చైల్డ్ సర్వీసెస్, హెల్ప్ లైన్ నంబర్స్ 100, 181,1098, ఋతుక్రమ పరిశుభ్రత లాంటి అంశాల గురించి అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు సిలారి,ఉపాధ్యాయులు మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది జ్యోతి, మౌనిక, శైలజ పాల్గొన్నారు.

# ఫామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి: సర్పంచ్ తిరుపతి

ప్రజా పక్షం /ఖానాపూర్ : ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండలం పెద్ద బెల్లాల్ గ్రామంలో ప్రజలు తమ వ్యవసాయ భూముల్లో ఫామ్ పాండ్స్,ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని గ్రామ సర్పంచ్ ఈదుల తిరుపతి సూచించారు.భూగర్భ జలాల పరిరక్షణతో పాటు వర్షపు నీటిని నిల్వ చేసుకోవడానికి ఫామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొని తమ వ్యవసాయ భూముల్లో ఈ నిర్మాణాలను చేపట్టాలని కోరా రు. దీంతో భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు సాగునీటి సమస్య కొంతవరకు తగ్గుతుందని పేర్కొన్నారు.ప్రతి రైతు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చి ఫామ్ పాండ్స్,ఇంకుడు గుంతల నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కల్ల రమ్య రవీందర్,ఏఈవో అశోక్,వార్డు సభ్యులు వెంకటేష్,వంశీ, నరసయ్య, హనుమంతు, సంపత్, వరలక్ష్మి, సరిత, లాస్య గ్రామస్తులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్స్, తదితరులు ఉన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం / లక్షెట్టిపేట :** కుటుంబ కలహాల వల్ల మనస్తాపానికి గురై ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన లక్షెట్టిపేట మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ గోపతి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని గంపలపల్లి గ్రామానికి చెందిన రామ్ దేని రాకేష్ (25)కు గతేడాది మేనమరదలు కావ్యతో వివాహమైంది. ఆదివారం ఉదయం భార్యాభర్తల నడుమ చిన్నపాటి గొడవ జరగడంతో భార్య తండ్రిని పిలిపించుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన రాకేష్ ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. గమనించిన తమ్ముడు వెంటనే అతడిని లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా, సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలి



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** తెలంగాణ ప్రభుత్వం చేప, రొయ్య పిల్లలకు కొనుగోలుకు ప్రతి మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఎఓకు, మత్స్య శాఖ ఎడిలకు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా జిల్లా మత్స్యకార సంఘం నాయకులు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని కార్పోరేషన్, మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో చేపల మార్కెట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పేరుతో టెండర్లు పిలిచి కాంటాక్టర్లు , అధికారులు తినంగా మిగిలింది మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు ఇచ్చారని అన్నారు. ఈ సంవత్సరం ఉచిత చాప పిల్లలకు కూడా బడ్జెట్ కేటాయించకుండా తీవ్రమైన అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం జిల్లా నాయకులు మంచర్ల రాజేందర్, బోయిని రాజ్‌కుమార్, నారాయణ, గుమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/బాల్కొండ :** విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బాల్కొండ గ్రామంలో రెండు రోజుల పాటు 21, 22 లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ కిషన్ తెలిపారు. మండల కేంద్రంలో విద్యుత్ లైన్ మరమ్మతుల నేపథ్యంలో రెండు రోజుల పాటు ఉదయం 8 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు, వ్యాపారస్తులు, రైతులు సహకరించాలని కోరారు.

## పాక్‌పట్లలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/సోన్ :** నిర్మల్ జిల్లా సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న మరియు ఈ పంటపై ఆసక్తి ఉన్న రైతులతో ఒక ప్రత్యేక అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించబడింది. రైతాంగానికి ఆయిల్ మ్ సాగుపై సంపూర్ణ అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ మాజీ కమిషనర్ లోక వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. సమావేశానికి ముందు, అతిథులు మరియు అధికారులు గ్రామంలోని ఆయిల్ మామ్ నర్సరీని సందర్శించారు. నర్సరీలో మొక్కల పెంపకం పద్ధతులు, వాటి నాణ్యతను వారు నిశితంగా పరిశీలించారు. అనంతరం వారు క్షేత్రస్థాయిలో ఆయిల్ పామ్ తోటలను సందర్శించి, చెట్లకు కాస్తున్న గెలలను, పంట దిగుబడి వస్తున్న తీరును నేరుగా వీక్షించారు.ఈ సందర్భంగా తోటల్లోనే రైతులతో ముఖాముఖి మాట్లాడి, పంట వివరాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువ పెట్టుబడితో, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్నిచ్చే ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు మొగ్గ చూపాలని వారు సూచించారు.అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు ఎంతో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు. ప్రభుత్వం అందించే వివిధ రకాల రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యానవన శాఖ అధికారులు, పాక్‌పట్లతో పాటు పరిసర గ్రామాల ఆయిల్ పామ్ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులపై అధికారుల ఒత్తిడి ఆపాలి

### కలెక్టరేట్ ఎదుట సివిల్ సప్లై హమాలీల ధర్నా




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు ఎఐటియుసి అనుబంధ సివిల్ సప్లై హమాలీ కార్మికులు భారీ ధర్నా చేపట్టారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ ధర్నాను ఉద్దేశించి ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ భూక్యా రమేష్ మాట్లాడుతూ.. సివిల్ సప్లై అధికారులు హమాలీ కార్మికులతో మూడు నెలల రేషన్‌ను ఒకేసారి లోడింగ్, అన్‌లోడింగ్ చేయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా రేషన్ పంపిణీ పనులు చేయించాల్సింది పోయి, ఇలా ఒకేసారి మూడు నెలల కోటాను దింపించడం వల్ల కార్మికుల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పని ఒత్తిడి కారణంగా కార్మికులకు గుండె జబ్బులు వస్తున్నాయని, ఇటీవల ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలో ఓ హమాలీ కార్మికుడు అధికారుల ఒత్తిడి భరించలేక గుండెపోటుతో మరణించాడని ఆయన గుర్తుచేశారు. అనంతరం హమాలీల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సమస్యలపై ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పెండరి ముత్యం, పుండలికు, పిట్టల భీమేష్, పిల్లి రమేష్, జాదవ్ రమేష్, బదర్‌గం చెక్క శివాజీలతో పాటు జిల్లాలోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్ల నుండి వచ్చిన హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ మోసంతో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం



**ప్రజాపక్షం / జన్నారం :** కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, మోసం కారణంగా తన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయిందని జన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని వరద బాధితుల కాలనీకి చెందిన లబ్ధిదారు మర్శకోలా గీత, భర్త శ్రావణ్ ఆరోపించారు. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని ఆర్థిక ఇబ్బందుల వల్ల స్వయంగా నిర్మించుకోలేక ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌కు చెందిన కాంట్రాక్టర్ మహ్మద్ యూసుఫ్‌కు అప్పగించినట్లు ఆమె తెలిపారు. అయితే ఆ కాంట్రాక్టర్ స్లాబ్ వరకు మాత్రమే పనులు చేసి, నాణ్యత పాటించకుండానే బిల్లులు తీసుకున్నాడని వాపోయారు. గత నాలుగు నెలలుగా ఫోన్‌కు కూడా స్పందించకుండా పనులను నిలిపివేసి మోసం చేశాడని తెలిపారు. ఇల్లు పూర్తికాక తమ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

## నామమాత్ర మెడికల్ బోర్డు రద్దు చేయాలి

### ఎఐటియుసి డిమాండ్




**ప్రజాపక్షం/ మందమర్రి:** సింగరేణి యాజమాన్యం ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డును వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ డిమాండ్ చేశారు. సోమవారం మందమర్రిలోని ఎఐటియుసి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మెడికల్ బోర్డు నామమాత్రంగా, తూతూ మంత్రంగా నిర్వహించి కేవలం 20 శాతం మంది కార్మికులకే అన్‌ఫిట్ ప్రకటించడం తీవ్ర అన్యాయమన్నారు. గతంలో అమలైన విధంగానే 40 నుంచి 50 శాతం మందికి అన్‌ఫిట్ ఇచ్చే పాత విధానాన్ని పునరుద్ధరించాలని, లేకపోతే గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డును ఏర్పాటు చేయకుండా యాజమాన్యం కాలయాపన చేసిందని నాయకులు ఆరోపించారు. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గతంలో అమలైన పద్ధతిలోనే మెడికల్ బోర్డును నిర్వహించాలని, లేకుంటే ఎఐటియుసి ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిఎం ఆఫీస్ స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సి.వి. రమణ, గోపతి సత్యనారాయణ, నాగేశ్వరావు, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమారస్వామి, కల్వల శ్రీనివాస్, నాగరాజు, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలమడుగు చెక్‌పోస్ట్ వద్ద కలప పట్టివేత



**ప్రజాపక్షం / జన్నారం :** ఇందన్‌పల్లి అటవీ రేంజ్ పరిధిలోని కలమడుగు చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా కలపను తరలిస్తున్న మినీ వ్యాన్‌ను పట్టుకున్నట్లు ఇందన్‌పల్లి అటవీ రేంజ్ అధికారి జి. లక్ష్మీనారాయణ తెలిపారు. అనుమానాస్పదంగా వచ్చిన టిఎస్ 19 టి 3770 నంబర్ గల వాహనాన్ని తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న దూలాలు, ఫర్నిచర్, దుంగలను గుర్తించినట్లు చెప్పారు. వాహనంతో పాటు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని, అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అటవీ సంపదను అక్రమంగా రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎఫ్ఎస్ఓ మధుకర్, ఎఫ్‌బీఓలు పోచయ్య, తన్వీర్, బేస్ క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు.

## చెట్ల పొదల్లో కనుమరుగైన చేతి పంపు



**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 11, 22 వార్డులలో ప్రజల దాహార్తిని తీర్చాల్సిన చేతి పంపు కలుపు మొక్కలు, ముళ్ల పొదల్లో చిక్కుకుని నిరుపయోగంగా మారింది. పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో చేతి పంపు అసలు అక్కడ ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. శుభ్రత లేకపోవడంతో పాటు పొదల్లో పాములు, విషపురుగులు సంచరించే ప్రమాదం ఉండటంతో ప్రజలు ఆ వైపు వెళ్లడానికే భయాందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పరిసరాలను శుభ్రం చేయించి, మరమ్మతులు చేపట్టి చేతి పంపును వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యపై మున్సిపల్ వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత స్పందిస్తూ... వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి పొదలను తొలగింపజేస్తామని తెలిపారు. అవసరమైన మరమ్మతులు పూర్తి చేసి ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దుర్గం సందీప్

**ప్రజాపక్షం / వాంకిడి :** సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రానికి చెందిన మార్షల్ దుర్గం సందీప్ నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు మార్షల్ శ్యామ్ మనోహర్ దాసరి, రాష్ట్ర అధ్యక్షుడు మార్షల్ రవీంద్ర బౌద్ధ ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా దుర్గం సందీప్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తూ సంస్థ బలోపేతానికి అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర బౌద్ధ తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన నాయకులకు దుర్గం సందీప్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంస్థను మరింత బలోపేతం చేస్తూ, సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం కోసం కృషి చేస్తానని చెప్పారు. దుర్గం సందీప్ నియామకం పట్ల అంబేద్కర్‌వాదులు, సమతా సైనిక్ దళ్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల లోని చందలూరి కుమార్‌కు మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్ రావు అండగా నిలిచారు. సోమవారం మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని 32ల డివిజన్‌కు చెందిన చందలూరి కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వీలైనంత రోగులకు సహాయం అందిచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దర్ని మధుకర్, టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ పాల్గొన్నారు.

## స్టోర్ రూమ్ నిర్మాణానికి విరాళం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన జానకంపేట్ గ్రామ శివారులోని స్వయం భూ శివాలయంలో భక్తుల సౌకర్యార్థం నూతన స్టోర్ రూమ్ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారు. స్వర్గీయ కొడెల లింగం జ్ఞాపకార్థం ఆయన భార్య కోడెల వనిత, కుమారులు కోడెల ప్రశాంత్, కోడెల నవీన్‌లు ఈ గదిని నిర్మించి ఇస్తామని అంగీకరించారు. తమ తండ్రి స్మృత్యర్థం ఆలయ అభివృద్ధికి తోడ్పడటం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ మేరకు ఆదివారం నాడు ఆలయ ఛైర్మన్ ఉప్పు సురేష్‌ను కలిసి నిర్మాణానికి సంబంధించిన విరాళాన్ని అందచేస్తామని దాతలు హామీనిచ్చారు. ఆలయ అవసరాల కోసం ఉదారంగా స్పందించి స్టోర్ రూమ్ నిర్మించేందుకు ముందుకు వచ్చిన కోడెల కుటుంబ సభ్యులను ఆలయ కమిటీతో పాటు స్థానిక భక్తులు అభినందించారు.

## బాధిత కుటుంబాలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో బాధిత కుటుంబాలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేపూరి కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం అందచేశారు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన ఐదుగురు ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నారు. ఆర్థిక పరిస్థితులు బాగాలేక పోవడంతో సిఎంఆర్‌ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు చెక్కు మంజూరు చేసినందుకు మండల ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కెల లక్ష్మణ్, జహీరుద్దీన్, మోహన్, లింగం, లక్ష్మణ్, తాహెర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం పూజలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు నిర్వహించారు. వర్షాల్లేక పంటలు వేయలేని పరిస్థితుల్లో వానదేవుడి కరుణ కోసం రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సర్పంచ్ కందగట్ల రాంచందర్, పాలకవర్గం, గ్రామస్తుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు మిన్నంటాయి. ఊరుమ్మడిగా తరలివచ్చిన జనం చెరువులు జలకళ సంతరించుకోవాలని, పిల్లాపాపలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ.. వర్షాలు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దైవకృపతో వానదేవుడు శాంతించి, త్వరలోనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయనే నమ్మకం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపి వంశీని అడ్డుకోవడం హేయమైన చర్య

**ప్రజాపక్షం / దండేపల్లి:** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ పర్యటనను అడ్డుకోవడం, ఆయన పట్ల అగౌరవంగా ప్రవర్తించడం సరికాదని పలు దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. దండేపల్లి ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 18న గూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విశాఖ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులు పంపిణీ చేసేందుకు వచ్చిన ఎంపి పట్ల కొందరు బెదిరింపులకు దిగడం దారుణమన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తులో ఎంపి పర్యటనలను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మ్యాడ దయాకర్, నేతకాని సంఘం రాష్ట్ర వర్కింగ్




ప్రెసిడెంట్ జాడి ప్రేంసాగర్ నేత, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరి రవికుమార్, నేతకాని సంఘం మండల అధ్యక్షుడు టేకుమట్ల లక్ష్మణ్, నాయకులు దమ్మ సునీల్, బొడ్డు కమలాకర్, టేకుమట్ల గురువయ్య, కొండ నరేష్, సంతపురి కిషోర్, సారథి పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ



**ప్రజాపక్షం / కెరమెరి :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను బిఎల్‌ఏలు గడపగడపకు తిరిగి పర్యవేక్షించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ సూచించారు. కెరమెరి మండలంలోని దేవాపూర్, తుమ్మగూడ, అనార్‌పల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సోమ వారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులతో మాట్లాడిన ఆమె, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బిఎల్‌ఏలు సమర్థవంతంగా పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రక్రియ పూర్తయ్యే వరకు నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోనే ఉంటూ సమస్యలను పరిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ సర్పంచ్ అముల్, తుమ్మగూడా సర్పంచ్ కుంరం భీంరావు, అనార్‌పల్లి మాజీ సర్పంచ్ శంకర్, బిఎల్‌ఓ అబ్జర్వర్ సుజాయిద్ ఖాన్, బ్లాక్ అబ్జర్వర్ రాథోడ్ దేవీదాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజిద్ దేశ్‌ముఖ్, కాంగ్రెస్ నాయకులు రాథోడ్ వెంకట్‌రామ్, బిఎల్‌ఓ రాథోడ్ జల్పత్, దేవాపూర్ బిఎల్‌ఓ జాదవ్ ప్రకాశ్, దండుగుల వెంకటి, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి ప్రమాదాలపై కేంద్రానికి ఫిర్యాదు



**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండలం బంబార గ్రామం వద్ద మంచిర్యాల–నాగ్‌పూర్ జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలపై కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోయిరె ప్రకాష్ తెలిపారు. ఆగస్టు 10లోగా అండర్‌పాస్, బస్ షెల్టర్, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించకపోతే జాతీయ రహదారిపై భారీ ధర్నా, రాస్తారోకో నిర్వ హిస్తామని హెచ్చరించారు. బంబార గ్రామం మధ్య నుంచి జాతీయ రహదారి వెళ్లడంతో గ్రామం రెండుగా విడిపోయి ప్రజలు, పాఠశాల విద్యార్థులు ప్రాణాలు ఫణంగా పెట్టి రహదారి దాటాల్సి వస్తోందన్నారు. ఐదేళ్లుగా అండర్‌పాస్, బస్ షెల్టర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని విన్నవించినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఇప్ప టివరకు 15 నుంచి 20 ప్రమాదాలు జరిగి పలువురు ప్రా ణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి అత్యవసరంగా రక్షణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో గ్రామస్తులు, ప్రజా సంఘాలతో కలిసి ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశా రు.

# సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం / సిర్పూర్ టీ :** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి నితిక పంత్ ఆదేశాల మేరకు సిర్పూర్ టీ మండల కేంద్రంలోని జడ్‌పి హైస్కూల్లో జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, షీ టీమ్స్, గంజాయి నిర్మూలన వంటి సామాజిక అంశాలపై కళాబృందం సభ్యులు పాటల రూపంలో వివరిస్తూ చైతన్యం పరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, నేరగాళ్ల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని,



తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. మూఢ నమ్మకాలను నమ్మవద్దని, గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీస్ స్టేషన్‌లోగానీ, 100 నంబరుకు ఫోన్ చేసిగానీ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ కళాబృందం సభ్యులు రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం / మందమర్రి :** వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణపై మందమర్రి పట్టణంలోని 2వ జోన్ ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో వి ద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జాహ్నవి మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, చ ర్మవ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున విద్యార్థులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, బయటి ఆహారాన్ని తీసుకోకపోవడం, సురక్షితమైన తాగునీటిని వినియోగించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఐటియుసి మండల అధ్యక్షుడిగా దాగం రాజలింగం

**ప్రజాపక్షం / కాసిపేట :** ఎఐటియుసి కాసిపేట మండల నూతన అధ్యక్షుడిగా దాగం రాజలింగం, కార్యదర్శిగా గట్టు సర్వేశం ఎన్నికయ్యారు. సోమవారం కాసిపేట మండల కేంద్రంలో జాడి పోషం అధ్యక్షతన ఎఐటియుసి కాసిపేట మండల 3వ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) జిల్లా కార్యదర్శి మేకల దాసు, దాగం మల్లేష్ హాజరై మాట్లాడారు. దేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, కార్మికుల సమస్యలపై వారు ప్రసంగించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా బండారి సత్తయ్య, గోదర్ల లింగమూర్తి, కె.శంకర్, బోర్లకుంట రాజేశ్వరి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాడి గట్టయ్య, కురిసింగ హనుమంతరావు, పులి శంకర్, దుర్గం సుధాకర్, భోగి సత్తయ్య, దుర్గం భూమయ్య, పులుగు పటేల్, కురుమ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## 2న మహంకాళి.. అమ్మవారి బోనాల జాతర



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ఆగస్టు 2న నిర్వహించనున్న శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ పట్టణంలోని సర్సిల్క్ కాలనీలో బోనాల జాతర నిర్వహణపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మ రమేష్ మాట్లాడుతూ, జాతర సందర్భంగా ఆలయ పరిసరాలు, శోభాయాత్ర మార్గంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, ప్రసాదాల పంపిణీ, రద్దీ నియంత్రణ, శోభాయాత్ర భద్రతపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు చింతలమణి రాజుకుమార్, వల్లాల సోమనాథం, బడుగు వీరాస్వామి, శ్రీనివాస్, వెంకటేష్, సదానందం, రాము, గణేష్, రమేష్, రవీందర్, శివకుమార్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పరి లింగయ్య చిత్రపటానికి నివాళులు




**ప్రజాపక్షం / జమ్మికుంట :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేశనపల్లి గ్రామానికి చెందిన ముత్తారం మండల మాజీ జడ్పిటిసి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం దశదినకర్మ కార్యక్రమం జరుగగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు హాజరై స్వర్గీయ చొప్పరి లింగయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగయ్య 30 సంవత్సరాలు సింగరేణి కాలరీస్ కంపెనీలో పని చేసి పదవీ విరమణ పొంది శేష జీవితం గడుపుతున్న తరుణంలో అనారోగ్యంతో మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎం న్యూస్ ఛానల్ సీఈవో మంద జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మన సాంప్రదాయాలే మనకు ముఖ్యం: చిన్నజీయర్ స్వామి



**ప్రజాపక్షం/జనగామ:** మన సాంప్రదాయాలే మనకు అత్యంత ప్రాముఖ్యమని శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి అన్నారు. జనగామ పట్టణంలోని బాణాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో సంపత్కుమార కృష్ణమాచార్యాయ సిద్ధాంతి ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా మహా సుదర్శన యాగ ప్రయుక్తముగా జరుగుతున్న వేడుకలలో భాగంగా సోమవారం విశేష సహస్ర నామార్చన నిర్వయించారు. ఈ సందర్భంగా కోదండరాముడికి చిన్న జీయర్ స్వామి విశేష ఆరాధనని నిర్వయించారు. ఆనంతరం యాగశాలలో పంచకుండ్యాత్మకముగా ఐదు కుండలములతో సుదర్శణ హవనాన్ని నిర్వహించారు. 60 ఏళ్లకు పైబడిన వారంతా ఉగ్రరథ భీమరథ ఐంద్రీ సహస్ర చంద్ర ధర్శన విశేష ఆరాధనని నిర్వహించి వారి చేతుల మీదుగా భక్తులందరికి తీర్థ వితరణ చేశారు. వంద మంది దంపతుల చేత దంపతీ పూజ నిర్వయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తి వైశిష్ట్యాన్ని వివరించారు. నక్షత్రాలు, తిథులు, వారాలు, కాలం మనకు అనుకూలంగా ఉండేందుకు మన పూర్వీకులు అందించిన సాంప్రదాయాలు అన్నారు. మన సాంప్రదాయాలను మనం పాటించడం వలన ఎక్కువ మేలు జరుగుతుందని వివరించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ములుగు:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 82 దరఖాస్తులు రాగా, వాటిలో భూ సమస్యలు 22, ఇందిరమ్మ ఇండ్లు 18, పెన్షన్ 17, ఇతర శాఖలకు సంబంధించినవి 25 ఫిర్యాదు అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కుషీల్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ప్రజాపక్షం/నెక్కొండః** గ్రామ ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా లావుడ్య వాగ్యానాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా తండాకు చెందిన బోడ సుందర్ ఇంటికి నూతన తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులను గ్రామ సర్పంచ్ భూక్య భాజు మిట్టు, ఉప సర్పంచ్ భీమన్న ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు గ్రామ పంచాయతీ ప్రాధాన్యతనిస్తూ అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లావుడ్య జవహర్‌లాల్, భూక్య అలియా, పులియా, విజన్, సుమన్, లావుడ్య ఈరియా, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలపై ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ మహా ధర్నా



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కరెంటు కోతలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ హనుమకొండ కరీంనగర్ ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి మహేందర్ గౌడ్, ఎంపీపీ మేకల సప్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు యూరియా కష్టాలు, తెలంగాణ ప్రజలకు నీటి కష్టాలు, కరెంటు కోతలు మొదలయ్యాయి వర్షాలు లేక రైతాంగం అల్లాడుతుంటే కరెంటు కోతలతో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీళ్లు మిగిలుస్తుందన్నారు. కన్నేపల్లి పంప్ హౌస్ నుండి నీటిని పంపిగ్ చేయాల్సింది పోయి, కాలేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరం ప్రాజెక్టు అని అసత్య ప్రచారం చేస్తూ రెండు పిల్లర్లు కుంగినంత మాత్రాన వాటిని మరమ్మతులు చేయించాల్సింది పోయి తెలంగాణ రైతుల కళ్ళల్లో నీళ్లను నింపుతున్నారు అన్నారు. పంటలకు పారాల్సిన నీళ్లు ఆంధ్ర నాయకుల కనసన్నల్లో ప్రభుత్వాన్ని నడిపిస్తూ తెలంగాణను ఎండబెడుతూ ఆంధ్ర ప్రజలకు అండగా ఉంటూ రైతులకు యూరియా బుకింగ్ అంటూ కొత్త కొత్త నియమాలు సృష్టించి రైతులను రాబందుల పీక్కుతింటున్నారన్నారు. రైతుబంధు సరిగ్గా ఇవ్వకుండా రైతులకు అండగా ఉంటానని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచినంక రైతుల పాలిట గుదిబండగా మారారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కదారి రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ కుమార్ గౌడ్, కదారి రాజారాం, బొంకురి కార్తీక్, వార్డ్ సభ్యులు, మహిళా నాయకులు కృష్ణవేణి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భట్టు రమేష్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జానకి నగర్ తండాకు చెందిన ఆచార్య భట్టు రమేష్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్, సీనియర్ అధ్యాపకులుగా పని చేసి నేడు ప్రతిష్టాత్మక తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన హైదరాబాద్ లోని అకాడమీ కార్యాలయంలో విధుల్లో చేరారు.తెలుగు భాషా పరిరక్షణ, పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కీలక భూమిక పోషించే తెలుగు అకాడమీ సారథ్య బాధ్యతలను ఆచార్య భట్టు రమేష్ కు అప్పగించడంపట్ల చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణతో పాటు సీనియర్ జర్నలిస్ట్ గాడిపెల్లి మధు గౌడ్,తెలంగాణ ఉద్యమనాయకులు దూడల సాంబయ్య, జైసింగ్ నాయక్ లక్ష్మి నారాయణ మోహన్ సింగ్,గ్రామస్తులు, యువకులు,గిరిజన సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, హర్షం వ్యక్తం చేశారు.ఆచార్య భట్టు రమేష్ కు ఉన్నత విద్యా రంగంలో మూడు దశాబ్దాలకు పైగా బోధనానుభవం ఉంది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో రెండు పర్యాయాలు రిజిస్ట్రార్‌గా అత్యుత్తమ సేవలందించారు. వీటితో పాటు జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతిగా, గిరిజన అధ్యయన శాఖ అధిపతిగా, విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యుడిగా పలు కీలక బాధ్యతలను నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఆచార్య భట్టు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా తెలుగు భాషా వికాసానికి, పాఠ్యపుస్తకాల ప్రచురణకు, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పల్లె నుండి ఐఐటి, ఎన్ఐటికి పయనం



**ప్రజాపక్షం/నెక్కొండః** గ్రామీణ ప్రాంతాల్లో చదివినా పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని నెక్కొండ విద్యార్థులు నిరూపించారు. మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు దేశంలోని ప్రతిష్టాత్మక సాంకేతిక విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటిల్లో సీట్లు సాధించి పాఠశాలకే కాకుండా మండలానికి గర్వకారణంగా నిలిచారు. పాఠశాల పూర్వ విద్యార్థులు నూతన్ వర్మ ఐఐటీ ధార్వాడ్‌లో, సహజల్ యోధన్ శాస్త్రి ఎన్ఐటి వరంగల్‌లో ప్రవేశం పొందారు. వీరి విజయాన్ని పురస్కరించుకొని పాఠశాలల అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ హాజరై విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల్లో ప్రతిభకు కొదవ లేదని, సరైన మార్గదర్శనం, కృషి ఉంటే జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోగలరని అన్నారు. నూతన్ వర్మ్, సహజల్ యోధన్ శాస్త్రిల విజయం ఇతర విద్యార్థులకు స్పూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఐఐటీ, ఎన్ఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని డిజిటల్ తరగతులు, కాన్సెప్ట్ ఆధారిత బోధన, ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, అనిల్, శ్యామ్ పాషా, మధు, సురేష్, పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# విద్యార్థులపై లాఠీ చార్జికి నిరసనగా కేంద్రం దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** సోమవారం ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జికి నిరసనగా పిడిఎస్‌యు నాయకులు హనుమకొండ కలెక్టరేట్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ దేశంలో విద్యా వ్యవస్థ అల్లకల్లోలంగా మారిందన్నారు . నీట్ పేపర్ 80 సార్లు పైగా పైగా లీక్ అవడం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిర్లక్ష్యమే అని మంత్రి రాజీనామా చేయాలని న్యూఢిల్లీలో రామన్ మెగాసేసే అవార్డు గ్రహీత సోనం వాంగ్ చుక్ గత 20 రోజుల పైగా శాంతియుతంగా అమరణ నిహారదీక్ష చేస్తుండగా అతన్ని పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజా స్వామికమన్నారు. ఆయనను తక్షణమే విడుదల చేయాలని, ఢిల్లీ యూనివర్సిటీ, ఇతర కళాశాల విద్యార్థులు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతుండగా వారిపై లాఠీచార్జ్ చేసి టియర్ గ్యాస్ ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. తక్షణమే నీట్ పరీక్షను రద్దుచేసి సీట్ పరీక్షను నిర్వహించాలని పేపర్ లీకేజీకి ప్రధాన పాత్ర పోషించినటువంటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు వంగేటి మోహన్, మహేందర్, సుబ్బు, కళ్యాణ్, గణేష్, రమణ, రాజేష్, రాంబాబు, సాయి, అజయ్, రమేష్, శ్రీనివాస్ కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి శాఖ నూతన ఇఇని కలిసిన టిఎన్‌జిఓస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నూతనంగా జాతీయ రహదారులు మరియు భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదవీ బాధ్యత స్వీకరించిన కళ్లెపు కిరణ్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు భూక్యా రాము నాయక్,జిల్లా నేతలు బింగి సురేష్, రాజేష్ ఖన్నా, మెహబూబ్, ఆర్ అండ్ బి శాఖ ఉద్యోగులు యూనిస్ ఖాన్,విక్టర్ ,నిఖిల్ రాజ్,శ్రీనివాస్, రాజ్ కుమార్,క్రాంతి, జ్యోత్స్న, సుజాత, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారక లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా పొడిచెట్టి విష్ణువర్ధన్

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ ద్వారక ఉపాధ్యక్షులుగా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల లయన్స్ ఇంటర్నేషనల్ హనుమకొండ లయన్స్ క్లబ్ కు అనుబంధంగా కొత్తగా ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ ద్వారక నూతన శాఖ పదాధికారుల బాధ్యతల స్వీకార కార్యక్రమం హనుమకొండ శాయంపేటలోని లయన్స్ క్లబ్ హాల్ లో ఘనంగా జరిగింది. హాజరైన సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకొని వారిచే లయన్ డిజి డాక్టర్ నరహరి సుధాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ద్వారక క్లబ్ కు ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్ డిజి డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ద్వారక శాఖను అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. సహకారం అందించిన లయన్ డాక్టర్ వలబోజు మోహన్ రావు,విస్తరణ చైర్మన్ లయన్ చల్లా రఘునాథ రెడ్డి,లయన్ ప్రవీణ్,లయన్ ప్రకాష్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా లయన్ విష్ణువర్ధన్ ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారక లయన్ క్లబ్ అధ్యక్షులు లయన్ గర్రెపల్లి మణికంఠ, కార్యదర్శి లయన్ చిరగోని అభిలాష్, కోశాధికారి లయన్ మంతెన నిఖిల్ తో పాటు పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చేలా గ్రామాభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం /నడికూడ :** గ్రామ ప్రజలు మెచ్చేల అభివృద్ధికీ కృషి చేస్తానని వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి అన్నారు. నడికూడ మండల పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారు.ఈ సందర్భంగాఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిసి రోడ్లు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని, ఈ పనులను నాణ్యతతో పూర్తిగా చేస్తున్నామని గ్రామ ప్రజలు మెచ్చేలా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు,గ్రామ కార్యదర్శి మౌనిక,పాలకవర్గం, కాంట్రాక్టర్ తిరుపతి రెడ్డి, కారోబార్ రవీందర్ పాల్గొన్నారు.

# సిసి కెమెరాలతో భరోసా

## ధర్మపురి సిఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి



**ప్రజాపక్షం/ధర్మపురి :** శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని దీనికోసం ప్రతీ ఇల్లు,వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి సూచించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి పట్టణంలో సోమవారం ఎస్సై మహేష్ తో కలిసి పలు కూడళ్లు,దుకాణాల సముదాయాల వద్ద సీసీ కెమెరాల పనితీరును వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యాపారులకు కీలక సూచనలు చేశారు. సిసి కెమెరాల ఏర్పాటు వల్ల భద్రతకు భరోసా లభిస్తుందని, దొంగతనాలు,వాహనాల అపహరణ,గొడవల వంటి నేరాలను నివారించడంతోపాటు నేరాలు జరిగిన సందర్భంలో నిందితులను త్వరగా పట్టుకోవచ్చని తెలిపారు. ఏర్పాటు చేసుకున్న కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని,రికార్డింగును కనీసం 30 రోజులపాటు భద్రపరిచే చర్యలు తీసుకోవాలని సీఐ రాం నర్సింహారెడ్డి పేర్కొన్నారు.